01ATP14_01ATP14.qxd 14-09-2024 PM 10:37 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 15 సెప్టెంబర్ 2024 | పేజీలు : 04


# ప్రతమ్ సింగ్,తిలక్‌వర్మ సూపర్ సెంచరీలు

- పటిష్ట స్థితిలో ఇండియా ఏ
- రెండో ఇన్నింగ్స్‌లో 380/3 డిక్లేర్
- ఇండియా డీ లక్ష్యం 488
- అభిమన్యు ఈశ్వరన్ సెంచరీ... ఇండియా బీ 309/7
- బౌలింగ్‌లో రాణించిన ఇండియా సీ బౌలర్ అన్షుల్











**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 14,(ప్రభాతవార్త**

దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో జరుగుతున్న ఇండియా డీ జట్టు క్రీడాకారులు ప్రతమ్ సింగ్,తిలక్ వర్మ సూపర్ సెంచరీలు చేశారు.దీంతో ఇండియా ఏ జట్టు పటిష్ట స్థితిలో ఉంది.ఇండియా సీ,బీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా బీ జట్టు క్రీడాకారుడు అభిమన్యు ఈశ్వరన్ సెంచరీతో కదంతొక్కాడు.ఇండియా బీ జట్టు ఎదురీదుతోంది.ఇండియా సీ బౌలర్ అన్షుల్ 5 వికెట్లు తీసుకున్నాడు.

**ఇండియా డీ లక్ష్యం 3803 :**

శనివారం మూడో రోజు ఓవర్‌నైట్ స్కోర్ 115/1తో ప్రారంభించిన ఇండియా ఏ జట్టు 98 ఓవర్లలో రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 380 పరుగులు చేసి డిక్లేర్డ్ చేసింది.జట్టులో ప్రతమ్ సింగ్,తిలక్ వర్మ సెంచరీలతో అదరగొట్టారు.ప్రతమ్ సింగ్ 189 బంతుల్లో

మిగతా 3లో....

# పెనుకొండ అభివృద్ధికి కృషి చేస్తా.... మంత్రి సవిత



**పెనుకొండ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

పెనుకొండ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌలిశాఖ మాత్యులు ఎస్.సవితమ్మ అన్నారు. శనివారం నియోజకవర్గంలోని పెనుకొండ మండల పరిధిలో గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ ప్రాంతంలో చంద్రబాబు చొరవ వల్ల కియా కంపెనీ రాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. పంచాయితీలో కియా కంపెనీ నుండి సిఎస్ఆర్ నిధులతో హాలో అబివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కియా పరిశ్రమ రావడంతో గతంలో ఎకరం రూ.10లక్షలు ఉన్న భూమి విలువ ఇప్పుడు రెండు, మూడు కోట్లు ధర పలుకుతుందన్నారు.

అనంతరం రిజర్వాయర్ నుండి గొల్లపల్లి గ్రామం వరకు రూ.1కోటి 60లక్షలతో జరుగుతున్న సిసిరోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సిడిపిఓ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాలలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, గుంటూరు సూర్యనారాయణ, లక్ష్మీనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

← అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సవిత

# గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్




వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త**

గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు పరిచే గర్భస్థపిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలుకు సంబంధించి జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించగా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పిసిపిఎన్‌డిటి యాక్ట్ ప్రకారం జిల్లాలో ఉన్నటువంటి ప్రతి స్కాన్ సెంటర్ యాక్ట్ ప్రకారం నిర్వహించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా స్కాన్ సెంటర్లలో సెక్స్ డిటెక్షన్ జరగకుండా చూడాలన్నారు. స్కాన్ సెంటర్లలో పనిచేసే డాక్టర్లు, సిబ్బందికి పిసిపిఎన్‌డిటి యాక్ట్‌కు సంబంధించి పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. కెజిబివి, గురుకుల బాలికల పాఠశాలల్లో డిఎంహెచ్ఓ, ఐసిడిఎస్, ఎన్‌జిఓలతో కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సిబ్బంది, ఉపాధ్యాయులు కూడా అవగాహన కల్పించాలన్నారు. గర్భస్థలింగం చట్టం యొక్క పరిధిని అనంతపురం జిల్లాలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు, హోర్డింగ్‌లు రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లు, సినిమాహాల్స్, తదితర పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు వుంటాయన్నారు. ఆడైనా మగైనా ఒక్కటే అన్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భవతులకు స్కాన్ మిషన్ల ద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి తప్ప కడుపులో పెరుగుతున్న ఆడ, మగ అని తెలుసుకోవడానికి కాదని అవగాహన కల్పించాలన్నారు. ఏ స్కానింగ్ సెంటర్‌లో అయినా సెక్స్ డిటెక్షన్ జరిగినట్లు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆడపిల్ల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, ఆర్డీటి సంస్థ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, డాక్టర్ శంషాద్‌బేగం, డాక్టర్ పార్వతి, అనంతపురం పట్టణ డివిజనల్ పోలీసు అధికారి, రెడ్స్ సంస్థ డైరెక్టర్ భానుజ, మాస్ మీడియా అధికారి త్యాగరాజు, గంగాధర్, వేణుగోపాల్, లీగల్ అడ్వైజరీ ఆషారాణి, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వార్డెన్‌కు...ఐదు హాస్టల్స్ బాధ్యతలు...!

- మరి కొందరికి రెండు నుంచి మూడు వరకు
- తీవ్ర పని ఒత్తిడితో అనారోగ్యపాలవుతున్న వార్డెన్లు
- ఇది ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, బీసీ హాస్టల్స్ వార్డెన్ల పరిస్థితి
- తెలిసినా పట్టించుకోని సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు





ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయాలు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త**

ఒక వార్డెన్ ఒక హాస్టల్ బాధ్యతలు నిర్వర్తించడానికి నానా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి బాధ్యతలను ఒకే వార్డెన్‌కు ఐదు హాస్టల్స్ బాధ్యతలు, మరి కొందరికి రెండు, మూడు బాధ్యతలు కూడా అప్పగించడం గమనార్హం. దీంతో వార్డెన్లకు తీవ్ర పని ఒత్తిడి పెరగడం వలన టెన్షన్లకు గురై అనారోగ్య పాలవుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ85, బీసీ 102 హాస్టల్స్ ఉన్నాయి. అందులో బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని కదిరి డివిజన్‌లో 15 బీసీ హాస్టల్స్ ఉంటే కేవలం 5 మంది మాత్రమే రెగ్యులర్ వార్డెన్లు ఉన్నారు. దీంతో తిమ్మమ్మ మర్రిమాను బీసీ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న కె.జయరామిరెడ్డికి మాత్రమే అదనంగా నాలుగు కదిరి ప్రీ మెట్రిక్, కదిరి పోస్ మెట్రిక్, ఓడిసి, గౌనిపల్లి బీసీ హాస్టల్స్ బాధ్యతలు అప్పగించారు. అలాగే నల్లచెరువు బీసీ హాస్టల్ వార్డెన్ కె.లక్ష్మినారాయణకు అదనంగా పట్నం, తలుపుల, కదిరి బీసీ హాస్టల్స్ బాధ్యతలు అప్పగించారు. అలాగే ఎన్.పి.కుంట బీసీ హాస్టల్ వార్డెన్ డి.ఆంజినేయుకు అదనంగా గాండ్లపెంట, కొండకమర్ల బీసీ హాస్టల్స్ బాధ్యతలు అప్పగించారు. కదిరి బీసీ హాస్టల్ వార్డెన్ షబానకు అదనంగా రెండు మిట్టుపల్లి, తనకల్లు బీసీ హాస్టల్ బాధ్యతలు అప్పగించారు. కదిరి బీసీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ ఎస్.లీలావతికి మాత్రం ఎలాంటి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడం విశేషం. అలాగే పెనుకొండ డివిజన్‌లో ఆరు మందికి, ధర్మవరం డివిజన్‌లో ముగ్గురికి అదనపు బాధ్యతలు అప్పగించారు. బుక్కపట్నం బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ జి.లలితమ్మకు అదనంగా రెండు రెడ్డిపల్లి, వై.వి.పల్లి హాస్టల్ బాధ్యతలు అప్పగించారు. అలాగే హిందూపురం డివిజన్‌లో 8 మందికి, అనంతపురం డివిజన్‌లో ఐదు మందికి, తాడిపత్రి డివిజన్‌లో నలుగురికి, కళ్యాణదుర్గం డివిజన్‌లో 9 మంది వార్డెన్లకు అదనంగా ఒక్కొక్క హాస్టల్ బాధ్యతలను జిల్లా అధికారులు అప్పగించారు. ఇక సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని 85 హాస్టల్స్‌లో దాదాపు 15 మంది వార్డెన్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒక వార్డెన్‌కు ఐదు, నాలుగు, మూడు హాస్టల్స్ బాధ్యతలు అదనంగా అప్పగించడం వలన ఆ వార్డెన్ ఏ రోజు ఏ హాస్టల్‌కు వెళ్లాలో, ఏ సమయానికి ఏ హాస్టల్‌కు వెళ్లాలో, ఏ హాస్టల్ నుంచి అయినా ఫోన్ వస్తే ఏ సమస్య వచ్చిందోనని వార్డెన్లు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్య బీసీ సంక్షేమ శాఖలోని కదిరి డివిజన్‌లో మరీ ఎక్కువగా వుంది. తీవ్ర పని ఒత్తిడి వలన పలువురు వార్డెన్లు బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేసి వార్డెన్లకు అదనపు బాధ్యతలు తొలగించి పని ఒత్తిడి తగ్గించాలని వార్డెన్లు ఆయా సంక్షేమ శాఖ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి అనేక సార్లు తీసుకెళ్ళినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు వార్డెన్లు వాపోతున్నారు. కనీసం ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా యంత్రాంగం స్పందించి వార్డెన్లకు అదనపు బాధ్యతలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు వార్డెన్ల కుటుంబ సభ్యులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాలిందే. దీనిపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఉమ్మడి జిల్లా ఎస్సీ,బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారికి ఫోన్ చేయగా స్పందించలేదు.

# ప్రమాదరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..!

## - చర్యలు చేపడతామన్న రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రామచంద్రారెడ్డి

**ధర్మవరం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు తప్పనిసరిగా చర్యలు చేపడుతామని, కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలకు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మ ంత్రి రాం ప్రసాద్ తెలిపారు. ఈ సంరద్భంగా పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా బంగారుపాళెం మండలం మొగలిఘాట్‌లో జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఏడుగురు మృతి చెందడం 33 మంది గాయపడడంపై ఆయన స్పందిస్తూ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 5 లోల రూపాయలు, క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడంతోపాటు క్షతగాత్ర కుటుంబాలను భవిష్యత్తులో కూడా ఆదుకుంటామన్నారు. రాష్ట్రంలోని 175 నియోకవర్గాల్లో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఒక ప్రత్యేకమైన చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూస్తామని తెలిపారు. నేడు ఆర్టిసి ఎంతో కుదేలుకు గురైందని, గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్టిసిని విలీనం చేసినప్పటికీ కార్మికుల, ఉద్యోగుల సమస్యలు ఇప్పటికి కూడా తీర్చ లేకపోయారని తెలిపారు.

ఇప్పటికే రాష్ట్రంలో 1400 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని ప్రస్తుతం 600 బస్సులు నడుపుతున్నామని, మిగిలినవి త్వరలో నడుపుతామని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో ఎలక్రికల్ బస్సులను ఆర్టిసి సంస్థ ద్వారా నడవడం జరుగుతుందని, చేతి వృత్తులు తదితర వ ృత్తుల వారికి ఉపాధి కల్పన కల్పిస్తామని, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న అన్న క ్యాంటీన్‌ని ఇప్పటికే నూరు కేంద్రాలలో ప్రారంభించామని, మరికొన్ని కేంద్రాలను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మతి స్థిమితం లేకుండా ఎన్డీయే ప్రభుత్వంపై బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని, ఐదు సంవత్సరాలలో చేయని ప్రజా సమస్యల పరిష్కారాన్ని మూడు నెలలో చేయడంతోపాటు ఇచ్చిన హామీ మ ేరకు ఇప్పటికే పెన్షన్ రపంలో మాట నిలబెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. విజయవాడలో ఇటీవల వరదలతో దాదాపు 3 లోల మంది నిరాశ్రయులై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారికి ప్రభుత్వం కూడా అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యమంత్రితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఉన్నతాధికారులు కూడా కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో తాము ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను తప్పకుండా పరిష్కరించి అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే తెదేపా ప్రభుత్వ లక్ష్యం -మంత్రి సవిత



హాస్టల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న మంత్రి సవిత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి సవిత, పల్లె

**బుక్కపట్నం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర బిసి, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం బుక్కపట్నంలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాల్డఉతూ, గత వైసిపి ప్రభుత్వంలో బిసి విద్యార్థుల సంక్షేమం ఏ మాత్రం జరగలేదని, పూటకో రంగు మార్చిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డియేనన్నారు. ఎన్‌టిఆర్ పుణ్యమా అని రాష్ట్రంలో రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం జరిగిందని, రాష్ట్రంలోని 107 బిసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో 105 టిడిపి హయాంలో నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న బిసి సంక్షేమ హాస్టళ్ళ నందు మంత్రిగా తాను ప్రత్యక్షంగా వెళ్ళి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, అన్నిటికంటే విద్య ఎంతో మూలమన్నారు. బిసిలకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది స్వర్గీయనందమూరి తారకరామారావు అని, ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తున్నట్లు తెలిపారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే మానవ పురోగతి

## - తిరోగామి శక్తులతో శాస్త్రీయ పురోగతికి విఘాతం -ఎఐపిఎస్ఎన్ మాజీ అధ్యక్షులు సవ్యసాచిచటర్జీ




కార్యక్రమంలో మాట్లాడుతున్న సవ్యసాచిచటర్జీ

**అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

శాస్త్రీయ దృక్పథంతోనే మానవ పురోగతి సాధ్యమని ఆల్‌ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ (ఎఐపిఎస్ఎన్) మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ సవ్యసాచిచటర్జీ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిఆర్ ఫంక్షన్‌హాల్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న జెవివి 17వ వార్షిక మహాసభ శనివారంనప్రారంభమైంది. ఈ సందర్భంగా సమతా కన్వీనర్ డాక్టర్ ప్రసూన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా జనవిజ్ఞానవేదిక నాయకులు డాక్టర్ రంగన్న జెవివి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జెవివి విజ్ఞానవేదికలో పనిచేసి మృతి చెందిన ప్రొఫెసర్ భాగ్యవతి, లక్ష్మినారాయణ, ఈశ్వరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు జన విజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ అధ్య క్షత వహిం చారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం హాజరై సందేశాన్ని ఇచ్చారు. ఈ న ం ద ర్భ ం గా మాజీ మంత్రి పల్లె ర ఘ ు నా థ రె డ్డి మా ట్లా డ ు తూ శాస్త్రీయత పెరుగు తున్న కొద్ది అశాస్త్రీయత కూడా పెరుగు తుండడం ఆందో ళన కలి గించే అంశమ న్నారు. చదువు కున్న వారు సైతం అశాస్త్రీయ ఆలోచనతో వున్నారన్నారు. అందుకే దేశంలో మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం తీసురావాల్సిన అవసరం వుందన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యావిధానంలో ప్రభుత్వాలు తీసుకొస్తున్న మార్పులతో విద్యార్థుల్లో శాస్త్రీయత కొరవడే అవకాశాలున్నాయన్నారు. చరిత్రను సైతంనపూర్తిగా మార్చి వేస్తున్నారన్నారు. విద్యా, వైద్యంలో శాస్త్రీయను పెంపొందించేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెవివి గౌరవాధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, నక్కా వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, ఉపాధ్యక్షులు భాస్కర్, నాయకులు డాక్టర్ హేమలత, సమతా కన్వీనర్ డాక్టర్ ప్రసూన, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, మెడికల్ రెప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మనోహర్, కవి, రచయిత కంబదూరు షేక్‌నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.







## యుటిఎఫ్ స్వర్ణోత్సవ స్పోర్ట్స్ సంబరాలను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు



స్పోర్ట్స్ సంబరాల ప్రారంబోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రతినిధి**

యుటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో జరుగుతున్న స్పోర్ట్స్ ఈవెంట్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు యుటిఎఫ్ జెండాను ఊపి ప్రారంభజంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు పుస్తకాలు సిలబస్‌తోనే నిత్యం బిజీగా ఉండడమే కాక కో కరికులర్ యాక్టివిటీస్‌లో భాగంగా స్పోర్ట్స్ ఆటలలో కొంత సమయాన్ని వెచి ంచడం వలన వారు ఎంతో మానసిక ఉల్లాసం ఆనందం ఉత్సాహం పొందుతారని దాని వలన చాలా చురుకుగాను, ఆరోగ్యంగానూ ఉండగలరని, అందుకు యుటిఎఫ్ నిర్వహిస్తున్నటువంటి స్పోర్ట్స్ అండ్ టీమ్స్‌ను ప్రతి ఒక్క ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిత్య విద్యార్థిగా ఉండడమే క ఆకుండా ఇటువంటి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యక్రమాలు పాల్గొనడం వలన విద్యార్థులకు కూడా వారి వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా స్ఫూర్తిగా ఉండ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరపన్న, అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, అధ్యక్షుడు రామప్ప, కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీళ, సంజీవ్‌కుమార్ ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బ రాయుడు వివిధ మండలాల నాయకులు శ్రీనివాసులు, శేషప్ప, జయరాం నంద కుమార్, జగదీష్, జగదీశ్వరయ్య, నారాయణ, సంజీవరాయుడు పాల్గొన్నారు.

## అనంతకు శుభాకాంక్షలు తెలిపిన పసలూరి



అనంతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పసలూరి ఓబులేసు

**అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన అనంత వెంకటరామిరెడ్డికి మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబులేసు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో ఆయనకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పిఎస్ నాయకులు లబ్దె ముత్యాలప్ప, వెంగళ ఆదినారాయణ, జిసి వెంకటేషులు, మనోహర్, ఎర్రిస్వామి, మల్లికార్జున, వైసిపి నాయకులు రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## యస్‌వి కళాశాలలో హిందీ దివస్ వేడుకలు



గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

స్థానిక ఎస్‌వి డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రార్థన గీతంలో ప్రారంభమైంది. తులసీదాస్, కబీర్‌దాస్ వారి చిత్రపటాలకు కళాశాల చైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్ రెడ్డి పుష్పాంజలి సమర్పించారు. వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ యస్‌వి.ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందీ ఈ దేశపు రాజభాష అని ఈ భాష నేర్చుకోవడం ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమని చక్రధర్ రెడ్డి పేర్కొన్నారు. హిందీ భాషలో దేశ సంస్కృతి ప్రతిబింబిస్తోందని ప్రిన్సిపాల్ యస్‌వి.ప్రసాద్ తెలియజేశారు. హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాజభాష అయిన హిందీని దేశ భాషగా ప్రజలందరూ స్వీకరించాలని పిలుపునిచ్చారు. హిందీ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు బహుమతి పురస్కారం అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దేశ భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల ఏఓ.శ్రీనాథ్, గెలుగు విభాగ అధ్యక్షులు ఇ.మురళీధర్, సంస్కృతం, విభాగ అధ్యక్షులు ఎ.ఆదెప్పలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. వందన సమర్పణ అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షులను కలసిన బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి



వైసీపీ జిల్లా అధ్యక్షలను కలసిన నాయకులు

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డిని శనివారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రనికి చెందిన వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మడకశిర చంద్రమోహన్ అనంతవెంకటరామిరెడ్డి కి పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లడుతూ వైసీపీ పార్టీ అధికారంలో లేక పోయినా పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటుందన్నారు.ప్రజల్లోకి వెల్లి అధికార కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేసే విధంగ ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు.ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మడకశిర చంద్రమోహన్ తో పాటు వద్దె రామాంజినేయులు,కడ్డీలు వెంకటేష్ తదితిరులు పాల్గొన్నారు.

## 15న రక్తదాన శిబిరం

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలోని సిద్ధిబాష దర్గా వద్ద ఈ నెల 15వతేదీ ఆదివారం ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్‌ప్రవక్త సల్లల్లాహ్ అలైహి వసల్లం వారి జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. రక్తదానం చేయదలచిన వారు 9908052610, 9885064595, 9030496400, 7032551237, 9652292173, 9010421208కు సంప్రదించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

## స్వచ్ఛతా హి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



ఈఓఆర్డీ శశికళ

**పామిడి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

స్వభావ్ స్వచ్ఛతా -సంస్కార్ స్వచ్ఛత ఇతి వృత్తము ద్వారా చేపడుతున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈఓఆర్డీ శశికళ పిలుపునిచ్చారు.స్వచ్ఛత పట్ల మన స్వబావంలోనూ సంస్కరంలోనూ మార్పు రావాలంటూ అక్టోబర్ 1వ తేది వరకు గ్రామ పంచాయితీల్లో వివిధ కార్యక్రమాలకు చేపడుతూ జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురుష్కరించుకొని నివాళులు అర్పించి స్వచ్ఛ భారత్ దివస్‌ను జరుపుకోవటం జరుగుతుందని శనివారం 'ప్రభాతవార్త' ద్వారా తెలియజేశారు. ప్రతిరోజు గ్రామపంచాయితీల్లో స్వచ్ఛతా పరుగు,సైకిల్‌పరుగు ప్రభుత్వ కార్యలయాల్లో స్వచ్ఛతా అమ్మపేరుతో ఒక మెక్కను నాటడం. చెత్తదిబ్బలును,తొలగించి చూడచక్కని ప్రదేశాలుగా మార్చటం,మెక్కలు నాటడం సెల్ఫీపాయింట్‌గా మార్చటం, ప్రజల భాగస్వామంతో స్వచ్ఛవార్డుగా చేయటం,ముగ్గులు పోటీలు.పాటలు,జానపదాలు, బుర్రకథలు,కోలాటం వంటి గ్రామీణ కళలను ప్రధర్శిస్తూ స్వచ్ఛతపై షార్ట్ సినిమా, రీల్ చేయడం, విద్యార్థులకు వ్యాసరచన,వకృత్వపోటీలు, డ్రాయింగ్, క్విజ్‌పోటీలు నిర్వహిస్తామన్నారు.అందువల్ల ప్రజలు యువత, విద్యార్థులు ఎస్,హెచ్,జీ సభ్యులు సద్వినియోగం చేసుకొని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ దేశస్థాయిలో తీసుకొచ్చి అవార్డును పొందేందుకు కృషిచేస్తూ స్వచ్ఛత హీ సేవ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈఓఆర్డీ శశికళ కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

- మాజీ బీసీసెల్ మండల ఉపాధ్యక్షులు మంద అక్కులప్ప



సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తూన్న టిడిపి నాయకులు

**ఆత్మకూరు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల హైస్కూల్ సమీపాంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు టిడిపి నాయకుడు మాజీ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మందల అక్కులప్ప,మండల నాయకులు శనివారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం అక్కులప్ప,నియోజకవర్గ వాల్మీకీ సాధికారిక కమిటీ సభ్యులు కందుల ఓబుళపతి,కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పోతిరెడ్డి ఇంటి దగ్గర నుండి చంద్రశేఖర్ ఇంటి వద్దకు సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం ద్వారా 6 లక్షలు మంజూరైయినాయన్నారు.రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత ఆత్మకూరు మండల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని దీంతో మండల పరిధిలోని గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు,కార్యక్రమాలు చేపట్టామన్నారు.అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్లు మనోరంజన్,సూరి,మాజీ వైస్ ఎంపిపి పిల్లల ప్రతాప్,క్లస్టర్ ఇంఛార్జ్ వెంకటనారాయణ,వాల్మీకీ సాధికార కమిటీ సభ్యులు కందుల ఓబుళపతి,రైతు కమిటీ సభ్యులు దుబ్బ రవీంద్రరెడ్డి,మహిళా నాయకులు పెద్దలక్ష్మమ్మ, చెన్నమ్మ, హైస్కూల్ విద్యా కమిటీ చైర్మెన్ మందల బొమ్మయ్య,తిక్కస్వామి,గుజ్జల రవి,పోతన్న,గుజ్జల రామదాసు,మంద అక్కులన్న,తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం



మాట్లాడుతున్న కళాకారులు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

కళాకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిపోగు ఆనంద్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని కళాకారుల సంఘం కార్యాలయంలో సకల కళల సమ్మేళనం పేరిట ఆరు సంఘాలతో చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిపోగు ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రంగస్థల నాటక రంగంతోపాటు కూచిపూడి, జానపదం, హరికథ, బుర్రకథ, చెక్క భజన, కోలాటం, ఉరుములు, గొరవయ్యలు, కీలుగుర్రాలు, మోసగాళ్లు, సాసుల చిన్నమ్మ కథ, తదితర అనేక కళారూపాలు అవకాశాలు లేక, ఆర్థికంగా చాలా చితికిపోయి దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల కళారంగాల వారు దాదాపుగా 10 లక్షల కుటుంబాలకుపైగా ఉన్నారన్నారు. ఎవరికి వారు వేర్వేరుగా సంఘాలు పెట్టుకుని విడిగా ఉండటం కారణంగా ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. కావున కళా రూపాలన్నీ సంఘాలు ఒకే వేదికపైకి రావాలని, అందరూ కలిసి జేఏసిగా ఏర్పడి మన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమార్గాలు చూపే విధంగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కోఆర్డినేటర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శివానంద, రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ అనుబంధం రాయలసీమ కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడు సి.హరి, కళావేదిక అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే మల్లికార్జున, దూపం రామకృష్ణ, రాయలసీమ కళావేదికక అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు పామురాయి రాఘవ, రాయలసీమ కళాయి వేదిక అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, రాయలసీమ కళావేదిక కనగానపల్లి మ ండల అధ్యక్షులు రవీంద్ర (హార్మోనిస్టు), ఎద్దల వెంకట్రావు, నవ్యాంధ్ర టాలెంట్ పుల్లన్న, ఎస్.కృష్ణవేణి, సరోజమ్మ, హరికథ భాగవతారిణి సబిత, రుద్ర కళా క్షేత్రం తరిమెలరాజు, సీనియర్ కళాకారులు ఉప్పునేసినపల్లి బయన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యం నిరుపేదలకు శ్రీరామరక్ష

-అరుదైన వ్యాధికి వైద్యుల ఆపరేషన్ విజయవంతం




**పామిడి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

ప్రభుత్వ వైద్యం నిరుపేదలకు శ్రీరామరక్షగా నిలుస్తుందనటానికి పామిడి కమ్యూనిటీ వైద్యశాల వైద్యులు నిదర్శనంగా నిలుస్తున్నారు.పామిడికి చెందిన పదేళ్ళు బాలుడు నందకిశోర్‌కు వైద్యసేవలను అందిస్తున్న వైద్యాధికారి శివకార్తీకరెడ్డి,శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కమలాకర్,హెడ్‌నర్సు శివకుమారి,ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ అంజిసప్ప కార్పోరేట్ ఆసుపత్రి స్థాయిలో సిఆర్ఎం ఎక్సరేమిషన్ సహాయంతో చేయవలసిన ఖరీదైన శస్త్ర చికిత్సను తమదైనా శైలిలో ఫారిన్ బాడీని తొలగించినారు.ఆపరేషన్ విజయవంతం కావటంతో సంతోషాన్ని వ్యక్తం చేసిన బాలుడు నందకిషోర్ కుటుంబ సభ్యులు ఫారిన్‌బాడీ నుండి విముక్తి కలిగించిన వైద్యులు వైద్య రంగానికి జీవంపోశారని కొనియాడుతూ నిజంగానే ప్రభుత్వ వైద్యులు దైవంతో సమానం అనా న్నరు.

## ప్రతమ్ సింగ్,తిలక్‌వర్మ సూపర్ సెంచరీలు



**మొదటి పేజీ తరువాయి..**12 ఫోర్లు ఒకసిక్సర్ సహయంతో 122,తిలక వర్మ(నాటౌట్) 193 బంతుల్లో 9 ఫోర్ల సహయాంతో 111 పరుగులు చేశారు.మరో బ్యాట్స్‌మెన్ శాశ్వత్ రావత్ 88 బంతుల్లో 64(7ఫోర్లు) అర్థ సెంచరీతో అకట్టు కున్నాడు. ఇండియా డీ జట్టు బౌలర్లలో సౌరబ్ కుమార 2,శ్రేయస అయ్యార్ ఒక వికెట్ తీసుకున్నారు.మొదటి ఇన్నింగ్స్ అధిక్యం కలుపుకోని ఇండియా ఏ జట్టు,ఇండియా డీ జట్టుకు 488 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.కాగా ఆట ముగిసే సమయానికి ఇండియా డీ జట్టు 19 ఓవర్లలో వికెట్ నష్టానికి 62 పరుగులు చేసింది.జట్టులో యస్ దుబే 15,రికీ బుయి 44 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.ఇండియా బౌలర్ ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ తీసుకున్నాడు.



**అభిమన్యూ మెరుపు సెంచరీ :**

ఇండియా సీ తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా బీ కెప్టెన్ అభిమన్యూ ఈశ్వరన్ సెంచరీతో అదరగోట్టాడు.ఓపెనర్‌గా బరిలో దిగిన ఈశ్వరన్ చేడచక్కని షాట్లతో అలరించాడు.262 బంతుల్లో 12 ఫోర్లు సిక్సర్ సహయంతో 143 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు.మరో ఓపెనర్ నారాయణ్ జగదీషన్ 70 పరుగులు చేశాడు.వీరిద్దరు మినహ మిగతా బ్యాట్స్‌మెన్‌లు పెద్దగా రాణించలేదు.ఇండియా సీ బౌలర్ అన్షుల్ కాంబోజ్ 5 వికెట్లు తీసుకోని,ఇండియా బీ జట్టును కట్టడి చేశాడు.ఆట ముగిసే సమయానికి ఇండియా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 101 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 309 పరుగులు చేసింది.ఇండియా సీ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 525 పరుగులు చేసిన విషయం విధితమే

## కన్నులపండువగా వైకుంఠనాథుని సేవ



పూజల్లో పాల్గొన్న దృశ్యం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

గత నాలుగు సంవత్సరాలుగా సాయిట్రస్ట్ నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి వారి పూజా కార్యక్రమం ఏకాదశి ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపి హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ఉమాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సూర్యప్రభ వాహనసేవ, స్నపన తిరుమంజనం, సహస్ర కళాభిషేకము, హనుమద్ వాహనసేవ, అష్టదళ పద్మపాదసేవ, తోమాలసేవ, పుష్పయాగం, తిరుప్పావడ సేవ, 7 శనివారాల వ్రతం, గరుడవాహనసేవ, సమస్ర దీపాలంకరణసేవ, ఎదుర్కొళ్ల ఉత్సవం, కళ్యాణోత్సవం, చంద్రప్రభవాహనసేవ, పవలింపు సేవతో కార్యక్రమం ముగిసిందని సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యా నృసింహభారతి, అనంతపురం జిల్లా జడ్జి జి.శ్రీనివాసులు, అడిషనల్ జిల్లా జడ్జి శోభారాణి, వైసిపి నాయకులు సాంబశివారెడ్డి, శింగనమల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, నగరమేయర్ వసీమ్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం..

- బాధితులను పరామర్శించిన అనంత



బాధితుడిని పరామర్శిస్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

అధైర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని బాధితులకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం తూమకుంట గ్రామానికి చెందిన జగదీష్ అతని భార్య రోజాలపై టిడిపి నేతలు శుక్రవారం దాడిచేయగా బాధజతులు జిల్లాప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి బాధజతులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగా అండగా ఉంటామిన న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. టిడిపి నేతలు అప్రజాస్వామికి దాడులకు ఆయన మండి పడ్డారు. అనంత వెంకటరామిరెడ్డితోపాటు కుందుర్పి ఎంపిపి కమలానాగరాజు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ లింగప్ప, ఎనుమలదొడ్డి, తెనగల్లు సర్పంచులు విజయ్, వరలక్ష్మి వెంకటేషులు, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, మాజీ సర్పంచు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న విశ్వకర్మ జయంతి వేడుకలు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారి ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి మహోత్సవము 17న ఉదయం 10:30 గంటలకు వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, పాతూరు, రాణి నగర్, కూరగాయాల మార్కెట్ దగ్గర, అనంతపురంలో జరుగనున్నది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజానీకం అందరూ పాల్గొని జయ ప్రదం చేయవలసిందిగా కోరారు.

## వరద బాధితులకు సహాయం చేద్దాం

- సిపిఐ రాప్తాడు నియోజకవర్గ నాయకులు పిలుపు



వరద బాధితుల కోసం సేకరించిన డబ్బును అందజేస్తున్న సిపిఐ మండల కార్యదర్శులు.

**అనంతపురం రూరల్,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడం కోసం నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని సిపిఐ నాయకులు మల్లికార్జున, రామ కృష్ణ, రమేష్ పిలుపునిచ్చారు. విజయవాడ వరద బాధితులకు సహాయర్థం అనంత రూరల్,ఆత్మకూరు మండలాల కార్యదర్శులు,సహాయ కార్యదర్శులు రూ.30 వేలు సేకరించారు. సేకరించిన అమౌంట్‌ను జిల్లా సహయ కార్యదర్శి చిరుతల మల్లికార్జునకు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ,శ్రీకాంత్,ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, రూరల్ మండల సహయ కార్యదర్శి నరేష్, ఆత్మకూరు మండల రైతు సంఘం కార్యదర్శి రామాంజినేయులు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడం కోసం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఎవరికి తోసిన విధంగా వారు సహాయం అందించి వరద బాధితులకు చేయూతనివ్వాలన్నారు.

## వ్యవసాయ పనులలో బిజీబిజీగా జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు నీరుగంటీ నారాయణరెడ్డి



తన పొలంలో వేసిన మొక్కజోన్న పంటను చూపుతున్న నీరుగంటి నారాయణరెడ్డి

**అనంతపురం రూరల్,సెప్టెంబర్14ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి వైసిపి నాయకుడు,జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు నీరుగంటీ నారాయణరెడ్డి వ్యవసాయ పనులలో బిజీబిజీ ఉంటు దాదాపుగా 7 ఎకరాల పొలంలో టమోటా, మొక్కజోన్న పంటలతో పాటు విధధ పంటలు వేయడానికి యంత్రాలతో పనులు చేయించుకుంటు నిమగ్నం కావడం జరుగుతుంది. ఆయన వైఎస్ జగన్ స్వంతంగా పార్టీ ఏర్పాటు చేయగానే జగన్‌కు మద్దతుగా జగన్ అభిమాన సంఘంను ఏర్పాటు చేసి దాదాపుగా 15 సంవత్సరాలుగా అటు పార్టీకి సేవలు చేస్తు ఇటు గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావలసిన పనులు చేసేవారు. మొన్న జరిగిన ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడంతో గ్రామంలోని అందరితో మంచిగా ఉండాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తు వ్యవసాయ పనులు చేసుకుంటు బిజీబిజీగా ఉండడం జరుగుతుందని నీరుగంటీ నారాయణరెడ్డి తెలిపారు.

## సీతారాం ఏచూరికి ఘన నివాళులు



సీతారాం ఏచూరికి నివాళులు అర్పిస్తున్న సిపియం నాయకులు

**ఆత్మకూరు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల భగత్‌సింగ్ కాలనీలోని సిపియం పార్టీ నాయకులు సిపియం పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి మండల సిపియం పార్టీ నాయకుడు శివశంకర్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.శనివారం మండల కేంద్రంలో సిపియం నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆతని సేవలను కొనియాడారు.ఈ సంంర్భంగా శివశంకర్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీల పోరాటాలకు ఆకర్శితులై తుది శ్వాస వరకు సిపియం పార్టీ అభివృద్ధి కోసం సేవ చేశారని కొనియాడారు.ప్రజల అభ్యున్నతికి ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించారని,దేశంలోని ప్రతిపక్షాలను ఏకం చేసి వామపక్ష ఐక్య పోరాటాలకు స్ఫూర్తిదాత సీతారాం ఏచూరి అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల సిపియం నాయకులు రామయ్య,వెంకటమ్మ,గంగమ్మ,గోవిందు, రామలక్ష్మి,రాణి, అక్కులప్ప,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో శ్రీరంగనాథస్వామి

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జల పాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్ యక్రమంలో ఆలయ సిబ్బంది కాశీం పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

PENUJURI SURYAPRAKASAM GUPTA (OLD NAME) S/O PENUJURI SUBBIAH SETTY, H.NO: 1-557, DHARMAVARAM ROAD, KOTHACHERUVU-515134 (A.P.).I HAVE CHANGED MY NAME FROM PENUJURI SURYAPRAKASAM GUPTA (OLD NAME) TO **PENUJURU SURYA PRAKASH GUPTA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED **PENUJURU SURYA PRAKASH GUPTA** (NEW NAME) FOR ALL PURPOSES.

**IN THE COURT OF THE MACT Ist ADDL. DISTRICT JUDGE, ANANTAPURAMU**
**I.A. 131/2022 in M.V.O.P. 20/2020**
BETWEEN:
S.Allipira and others ...Petitioners
and
N.Arlappa died by L.Rs N.Mahesh and Others ..Respondants
**NOTICE TO Respondant No:4**
**R4.** N.Mahesh, S/o Late N.Arlappa, owner of the Crime Car bearing No: AP-02-BQ-6805, R/at D/No: 8-765, Marempalli Village, Kalyanadurg Mandal, Anantapur Dist.
పై నెంబరు కేసులో 4వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తము 20-09-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**B.Anand kumar, Advocate**
**Anantapur, Cell : 9441180868**

**IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, ANANTAPURAMU**
**E.P. 985/2022 in O.S.No.61/2008**
BETWEEN:
P.N.Jagannadha ..D.Hr.
and
B.N.Venkatalakshmamma and Others ...J.Drs.
**NOTICE TO J.Dr. No.2,3 and 4**
**J.Dr:2.** P.Kesava Reddy, S/o P.Sada Siva Reddy
**J.Dr:3.** P.Ramakrishna Reddy, S/o P.Sada Siva Reddy, Both are R/of D/No. 6-686-11-B-A, Near Veterinary Hospital, Sai Nagar, Anantapuramu
**J.Dr:4.** K.Aruna Kumari, D/o Narasimhulu, D/No. 6/2/49-18, Nethaji Nagar, Anantapuramu
పై నెంబరు కేసులో J.Drs అయిన మీ హాజరు నిమిత్తము 17-09-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**N.R.K. Mohan, Advocate**
**Anantapur, Cell : 9440787100**

**IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, ANANTAPURAMU**
**O.S. No. 113/2017**
BETWEEN:
T.Guru prasad & Others ..Plaintiffs
and
Dasari Venkataramudu Others ...Defendants
**NOTICE TO THE DEFENDANT No.2**
**D2.** Balagundla Venkatalakshmi W/o Late Mallesu, R/at D.No. 27/2329, Sundaraiah Nagar, Dharmavaram, Sri Sathya Sai Dist.
పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 20-09-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**A. Suresh kumar, Advocate**
**Anantapur, Cell : 9440204098**

04ATP13_04ATP13.qxd 14-09-2024 PM 10:39 Page 1



## అక్రమ మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు సీజ్

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



పట్టుబడిన టిప్పర్లు...

మండలంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను శనివారం పట్టుకొని సీజ్ చేసినట్లు డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నరాన్న సమాచారం రావడంతో వెంటనే దాడిచేసి మట్టిని తరలిస్తున్న టిప్పర్లను పట్టుకొని విజిలెన్స్ అధికారులకు అప్పగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేదని అలాంటి వాహనాల పై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## గురుకుల పాఠశాలలో జాతీయ హిందీ దివస్

**కణేకల్లు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



గాంధిజి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కణేకల్లు క్రాస్ నందు గల డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల యందు జాతీయ హిందీ దివస్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మరియు ప్రధాన ఆచార్యులు గురువుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. హిందీ దివస్ శుభసందర్భంగా ఈ నెలలో జరుగు దిచ్చన్ భారత్ హిందీ ప్రచార సభ ఎగ్జామ్స్ పరిచయ, ప్రాథమిక, మాధ్యమా, రాష్ట్ర బాష విద్యార్థులకు హాల్ టికెట్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. అదే విధంగా హిందీ బాష యొక్క ప్రాముఖ్యతను పిల్లలందరికి హిందీ ఉపాద్యాయులు మరియు ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలియజేశారు. అనంతపురం జిల్లాలో మొత్తం 16స్కూల్స్ ఉమ్మడి అనంతపురం జిల్లా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులలో ఇంతవరకు లోయర్ సెక్షన్స్ మాత్రమే లోయర్ ఎగ్జామ్స్ రాసుకోవడానికి సెంటర్ పర్మిషన్ కలదు, అయితే కణేకల్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల యందు లోయర్ తోపాటు ఐఆర్ఎగ్జామ్స్ అయినటువంటివి సెంటర్ అనుమతి ఉందని ప్రిన్సిపాల్ అన్నారు. కావున విద్యార్థులఉ హిందీ బాష ప్రేమికులు హిందీ చదువుపరులు పరీక్షలు కణేకల్లు క్రాస్ నందుగల గురుకుల పాఠశాల యందు ఎగ్జామ్స్ రాసుకోవడానికి సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల హిందీ ఉపాద్యాయులు, ప్రిన్సిపల్ హిందీ ఉపాద్యాయులు హెచ్.గంగాధర, ఎస్.నూర్‌జాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మఘట్ట ఎస్సైగా ఈశ్వరయ్య....

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



బాధ్యతలు చేపడుతున్న ఎస్సై ఈశ్వరయ్య

మండల కేంద్రంలో ఉన్న పోలీస్‌స్టేషన్లో నూతన ఎస్సైగా ఈశ్వరయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై బదిలీ పై వెళ్లడంతో ఆ స్థానంలో ఈశ్వరయ్య బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిని సహించేది లేదని, శాంతిభద్రలకు విఘాతం కలకుండా ఉండాలని తెలిపారు. కర్ణాటక మద్యం, మట్కా, పేకాట, గుట్కా తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**కంబదూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



మృతుడు సురేష్ (ఫైల్‌ఫోటో)

యువకుడు ఉరివేసుకొని మృతి చెందిన ఘటన కంబదూరు మండల పరిధిలోని అండేపల్లి గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుఒంది. అదే గ్రామానికి తిమ్మరాయుడు, పద్మక్కకు చెందిన మూడవ కుమారుడు సురేష్ (20) అనే యువకుడు వ్యవసాయ క్షేత్రంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తిఎలిపారు. బెంగుళూరులో ఉన్న యువకుడు కొద్ది నెలలుగా స్వగ్రామంకి వచ్చి పొలం పనులు చేసుకుంటూ తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నారని పోలీసులు వెల్లడించారు. అయితే తనకు వివాహం చేయమని కుమారుడు తల్లిదండ్రులను అడగగా వివాహం విషయం ఆలస్యం కావడంతో మనస్థాపానికి లోనై యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పోలీసు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

## రికార్డుస్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదు

**గుత్తి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

దేశంలోనే 18 కోట్ల మంది సభ్యత్వం కలిగిన భారతీయజ నతాపార్టీ రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు పూర్తి చేస్తామని బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్, రాయలసీమ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ సావిత్రి, జిల్లా ఇన్‌చార్జ్ లక్ష్మినారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి పేర్కొన్నారు. స్థానికి విరూపాక్షిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్టాడుతూ ప్రతి నియోజకవర్గంలో 70 వేల మందికిపైగా సభ్యత్వ నమోదుచేస్తామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణ, నారాయణ, నాయకులు ఓబయ్య, శ్రీనివాసులు, వీరోజి, మనోజ్, రామాంజి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం నుండి సాయంత్రం వరకు కనేకల్లులో కరెంటు కట్

**కణేకల్లు, సెప్టెంబర్ 14 ప్రబాతవార్త:**

మండల వ్యాప్తంగా శనివారం కరెంట్ సరఫరా లేకుండా వినియోగదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. శనివారం ఉదయం 10గంటలకు పోయిన కరెంటు సాయంత్రం 6గంటలకు రావడంతో వెల్డింగ్ కార్మికులు, టైలర్లు, అన్లైన్ లావాదేవీలు స్థంభించాయి. ఉదయం నుండి కరెంటు పోవడంతో కార్మికులు తమ జీవనాధారమైన పని కోల్పోవడం వలన కూలీలు రాకుండా ఇబ్బందులు పడినట్లు తెలుస్తుంది. శనివారం వచ్చిందంటే చాలు ఏదో ఒక సాకుతో కరెంటు తీస్తున్నారని వినియోగదారులు తెలిపారు.

# పరిశ్రమలు స్థాపించి వలసలను నివారిస్తాం

### - కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి



ఎంఎస్ రాజుతో మాట్లాడుతున్న బెంగుళూరు ఫోరం విద్యార్థులు

**అగళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

మడకశిర ప్రాంతం గురించి తనకు భాగా అవగాహన ఉందని, మడకశిరకు ఒకవైపు కర్ణాటక రాష్ట్రం పావగడ, శిర, మరోవైపు మధుగిరి ఇరియూరు, కొరటిగెర తదితర ప్రాంతాలను ఆనుకుని ఉందని, అక్కడి ప్రజలు కన్నడ భాషను అభిమానిస్తారని, కన్నడ సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవం ఉందని, ఇచ్చి పుచ్చుకునేది ఈ ప్రాంతంలోనేని, అందుకే మడకశిర ప్రాంతంలో పరిశ్రమల స్థాపనతోపాటు ఉల్లెకెర ప్రాంతంలో సైతం పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి మాజీ ముఖ్య మంత్రి కుమారస్వామి అన్నారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరును అతని కష్టపడే తత్వాన్ని మెచ్చుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్‌లను ఎలా అభివృద్ధి చేశారో అలాగే ఆంధ్రప్రదేశ్‌ను కూడా అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పనితీరుపై కూడా తాను సంతోషాన్ని వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చ డానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. మా తండ్రి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వాల్మీకులను గౌరవించారని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా కుంచిట వక్కలిగలను ఓబిసిలోకి, సాదరి, లింగాయత్‌లను ఓబిసి జాబితాలోకి చేర్చడానికి కృషి చేస్తాని తెలిపారు. ఇదే సందర్భంలో విశాఖలో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించమని ఈ స్టీల్ ప్లాంట్ గురించి చంద్రబాబునాయుడు తనతో మాట్లాడారని దాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇదే సందర్భంలో మాజీ మప్రధాని దేవేగౌడను, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే రాజుతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర ఇశ శ్రీనివాసమూర్తి, జడ్పిటసి ఉమేష్, శిర జేడిఎస్ నాయకులు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఉగ్రేష్, పావగడ మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, సురేష్ తదితరులు ఉన్నారు.

# లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి



లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న జిల్లా జడ్జి, ఎస్పీ తదితరులు ,



ఉచితంగా భోజనం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లోక్ అదాలత్‌కార్యక్రమాన్ని శనివారం జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లాలోని న్యాయశాఖ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. లోక్ అదాలత్‌లో ఉభయులు రాజీపడి తగిన క్రిమినల్‌కేసులు, అన్ని సివిల్ తగాదాలు, మోటార్ యాక్సిడెంట్ పరిహార కేసులు, వర్క్ మెన్ కంపెన్షన్ కేసులు, కుటుంబ తగాదాలు, లేబర్ కోర్టు కేసులు, చిట్ ఫండ్ కంపెనీ కేసులు, చెక్ బౌన్స్ కేసుల్లో పరిష్కార మయ్యే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం లోక్ అదాలత్ కార్యక్రమానికి విచ్చేసిన కక్షిదారులకు భోజన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా జడ్జి సునీత, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్, పోలీసు శాఖ లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లాలోని అందరు న్యాయమూర్తులు, పోలీసులు, మున్సిపల్, పంచాయితీ అధికారులు, కెనర అండ్ ఎస్బీఐలతోపాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇన్సు రెన్స్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేశఖండన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**పెద్దపప్పూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

మండలంలోని వరదాయపల్లి గ్రామంలో శనివారం జరిగిన కేశఖండన కార్యక్రమానికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు కుటుంబసభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిదంగా కుటుంబసభ్యులకు కానుక అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తేదేపా నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు పాల్గొన్నారు.

## దులీఫ్ ట్రోఫీ టోర్నీని పర్యవేక్షించిన మాంఛో ఫెర్రర్

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



మీడియా ప్రతినిధుల పిల్లలతో మాంఛో ఫెర్రర్

ఆర్డిటి క్రీడా మైదానంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న దులీఫ్ క్రికెట్ టోర్నీని మాంఛోఫెర్రర్ శనివారం పర్యవేక్షించారు. క్రీడా గ్రామంలో జరుగుతున్న మ్యాచ్‌లను తిలకించడంతోపాటు గ్యాలరీలను సందర్శించారు. క్రికెట్ పోటీలను వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకులతో ఆయన మాట్లాడారు. క్రీడా ప్రతినిధులతో ఆయన కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియా గ్యాలరీని సందర్శించిన ఆయన అక్కడున్న మీడియా ప్రతినిధుల పిల్లలతో సరదాగా ముచ్చటించారు. మాంఛూ ఫెర్రర్‌తోపాటు మచ్చా రామలింగారెడ్డి, యోగి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అరాచకాలను అరికట్టి శాంతిభద్రతలను పరిరక్షించాలి

### -ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి

### -కాలిపోయిన ద్విచక్రవాహనం, ధ్వంసమైన హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ పరిశీలన

### -గ్రామాల్లో గతంలో ఎన్నడూలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన





పెట్రోల్ పోసి కాల్చివేసిన ద్విచక్రవాహనాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, చిన్నముష్టూరు గ్రామంలో ధ్వంసమైన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలో ఇటీవలి కాలంలో జరుగుతున్న అరచకాలకు అడ్డుకట్టవేసి శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఆయన వజ్రకరూరు మండల పరిధిలోని కమలపాడు గ్రామంలో 3 రోజుల క్రితం దుండగులు పెట్రోల్‌పోలి కాల్చివేసిన గ్రామ మాజీ సర్పంచ్ యోగానంద ద్విచ క్రవాహనాన్ని, ఉరవకొండ మండలం చిన్నముష్టూరు గ్రామంలో రెండు రోజుల క్రితం దుండగుల చేతిలో ధ్వంసమై, వస్తువులు చోరీకు గురైన నూతన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోటీ పడటం, ఆతరువాత ఎవరి పనుల్లో వారు ఉండటం సర్వసాధారణమన్నారు. అయితే గతంలో ఎన్నడూలేని విధంగా గ్రామాల్లో ఇటీవలి కాలంలో విష సంస్కృతి నడుస్తోందన్నారు. పేద ఎరకుల కులానికి చెందిన మాజీ సర్పంచ్ యోగానందకు చెందిన ద్విచక్రవాహనాన్ని రాత్రి 11 గంటల సమమంలో పెట్రోల్ పోసి కాల్చివేశారన్నారు.

చిన్నముష్టూరు గ్రామంలోని నూతనంగా నిర్మించిన హెల్త్ అండ్ వెల్‌సెన్ సెంటర్‌ను ధ్వంసంచేసి అందులోని ఫ్యాన్లు, ఇతరత్రా వస్తువులను ఎత్తుకెళ్లడం, మోపిడి గ్రామంలో సర్పంచ్ సిద్దప్ప ఇంటిముందుగల ఆదాయాన్నిచ్చే 3 చెట్లను కొట్టేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా కమలపాడులో ఆరోగ్య కేంద్రం అద్దాలు పగులగొట్టడం, మద్యం సేవించి బాటిళ్లను పగులగొట్టడం జరిగిందన్నారు. వీటన్నింటిపైన పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కేసులు నమోదుచేసి కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ విషయాలపై స్థానిక, సబ్ డివిజినల్ పోలీసు అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీని వెనుకాల రాజకీయాలు ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు జరుపాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ విషయమై జిల్లా ఎస్పీను కూడా కలిసి ఘటనలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ ఎన్.నరసింహులు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, పార్టీ పట్టణ, రూరల్ మండల కన్వీనర్లు ఏ.సి.ఎర్రిస్వామి, బోయ సుంకన్న, వజ్రకరూరు మండల అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, నాయకులు చిన్నముష్టూరు ఈడిగ బాబు, కోలేగుండ్ల శేఖర్, నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, రమేష్, కిష్టప్ప, నారాయణ, గోవిందు మల్లికార్జున, వీరేష్, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ అండగా ఉంటుంది.. ధైర్యంగా ఉండండి

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్



నివాళులు అర్పిస్తున్న ఎస్పీ తదితరులు

**అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి**

పోఈసు శాఖ అండగా ఉంటుంది.. ధైర్యంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీస్ మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా కల్పించారు. నిన్నటి రోజున ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో విధుల్లో ఉన్న అనంతపురం జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ చంద్రనాయక్ (ఎఆర్‌పిసి 3570) గుండె నొప్పితో చనిపోయారు. ఈయన మృతదేహాన్ని అనంతపురం తీసుకొచ్చారు. స్థానిక వీరనారమ్మ దేవాలయం సమీపంలో ఉన్న ఇంటి వద్ద సందర్శనార్థం ఉంచారు. చంద్రనాయక్ మృతదేహాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి భార్య అరుణ, కూతుళ్లు అంజలి, నందినిలను ఎస్పీ పరామర్శించారు. ఆ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనకు అందాల్సిన సాధారణ బెనిఫిట్స్‌తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత ప్రకటించిన విషయం తెలిసిందే. అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందజేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీతోపాటు అనంతపురం రూరల్ డిఎస్పీ బివి.శివారెడ్డి, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, పలువురు ఏఆర్ ఎస్ఐలు, బ్యాచిమేట్లు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో ప్రశాంతంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు

### - జిల్లా ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**



జిల్లా ఎస్‌పి వి.రత్న

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలందరి సహకారంతో ప్రశాంతంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు ముగియడం ఆనందంగా ఉందని జిల్లా ఎస్‌పి వి.రత్న పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వినాయక చవితి వేడుకలు ప్రారంభం నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్విరామంగా పని చేసి ఎక్కడా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా విధులు నిర్వహించారని ప్రశంసించారు. ముఖ్యంగా, కదిరి, ధర్మవరం, హిందూపురం పట్టణాల్లో శోభాయాత్ర నిమజ్జన ఉత్సవాల్లో ఎలాంటి చిన్నపాటి సంఘటనలు కూడా తలెత్తకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పని చేశారని, వారికి రివార్డులు కూడా అందిస్తామన్నారు. అలాగే ఈ నెల 16న జరిగే మిలాదున్నబి ఉత్సవాలు కూడా ఇదే స్ఫూర్తితో ప్రశాంతంగా జరిగేలా పోలీసులు విధులు నిర్వహించాని పిలుపునిచ్చారు. ఇందుకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలు, మిడియాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మడకశిర ప్రాంతం వెనుకబడ్డది పరిశ్రమలు స్థాపించి వలసలను నివారించండి

### - ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**అగళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిందని, కరువుకు చిరునామా మడకశిర నియోజకవర్గం అని ఇక్కడ నీటి వనరులు లేవని ఉపాధి కోసం నియోజకవర్గంలో దాదాపు 50వేల మంది బెంగుళూరుకు వలస వెళ్లి ఉపాధి పొందుతున్నారని, ఇలా వెనుకబడిన ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామికి తెలిపారు. మడకశిర నియోకవర్గంలో మడకశిర సమీపంలో 1600 ఎకరాలను గుర్తించామని, అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా అగళి మండలం ఉల్లెకెర, గాయత్రి కాలనీ ప్రాంతాల్లో 3వేల ఎకరాలను గుర్తించామని అక్కడ కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారుకోరారు. గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, పేదలపక్షపాతి అని ఎప్పుడూ అభివృద్ధివైపే దృష్టి ఉంటుందని, సరిహద్దు ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదే విధంగా మడకశిర ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. మాజీ ప్రదాని దేవేగౌడ్ అన్నా, మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి అన్నా తనకు చిన్నప్పటినుంచి అభిమానమని, వెనుకబడిన తరగతుల నుంచి వచ్చి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి స్థాయికి ఎదిగారని, ఇలాంటి వారి సహకారం వల్ల మ డకశిర అభివృద్ధి చెందుతుందని దృఢంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రిని కలవడానికి శిర జేడిఎస్ నాయకులు,పొలిట్‌బ్యూరో సభ్యులు ఉగ్రేష్ తనకు సహకరించినట్లు గుండుమల తిప్పేస్వామి, ఎంఎస్‌రాజు తెలిపారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయించిన సర్పంచ్

**ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలో సర్పంచ్ మల్లెల జగదీష్ శనివారం వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. పాడై పోయిన ఎల్ఈడీ లైట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త లైట్లను ఏర్పాటు చేయించినట్లు సర్పంచ్ విలేఖరులకు తెలిపారు. వీధిలైట్లు పాడైపోవడంతో ప్రజలు ఎదురొ్ంటున్న ఇబ్బందులు తొలగిపోయాలని వివరించారు. వీధిలైట్ల ఏర్పాటులో సర్పంచ్ చొరవపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ మల్లెల జగదీష్